## క్లుప్తంగా

### జేడీ మల్లంపల్లిగా ప్రకటించడం హర్షనీయం



**ములుగు రూరల్:** మల్లంపల్లి ప్రజలు, సాధన సమితి నాయకుల ఆకాంక్ష మేరకు మల్లంపల్లి మండలాన్ని జేడీ మల్లంపల్లి మండలంగా ప్రకటించడం హర్షనీయమని మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు అన్నారు. ఈ మేరకు సోమవారం సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను శాలువాలతో సన్మానించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షను గౌరవించిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలలో సాధన సమితి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### బహుమతుల ప్రదానం



**వెంకటాపురం(కె):** మండల పరిధిలోని చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సోమవారం ఘనంగా సత్కరించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సబక నాగరాజు, చేలే నవీన్, సుజన్ కుమార్,, కంజా ప్రసాద్ ఉన్నారు.

### చెక్కుల పంపిణీ

**వెంకటాపురం(ఎం):** మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన పిల్లి అశోక్‌కు రూ.42,500లు, అంచూరి సతీష్‌కు రూ.40,500లు, బొమ్మెర శ్రీనివాస్‌కు రూ.37వేలు, పోలోజు శ్రీవాణికి రూ.31,500లు, పోశాల చంద్రమౌళికి రూ.29వేలు, బండి శ్యామలకు రూ.24వేలు, అల్లెపు శ్రీనుకు రూ.17,500ల విలువ గల చెక్కులను అందించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి అయిలయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడిశెట్టి కోటి, జంగిలి రవి, చెన్నోజు శ్రీనివాస్, కూర్మెల్ల రామాచారి, చీకుర్తి రమేష్, అల్లాడి రాజేశ్వర్‌రావు, ఎస్‌కె.జాకీర్, భూస సాంబయ్య, వెంకటేష్, ఎల్లయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

### ‘అర్హులకు అందని ఇందిరమ్మ ఇళ్లు’

**మంగపేట:** ఇందిరమ్మ ఇళ్లు మండలంలో అర్హులకు అందలేదని అనర్హులకు మంజూరు చేశారని పలు గ్రామాల్లో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని నర్సింహాసాగర్‌లో ప్రకటించిన లబ్ధిదారుల్లో సాగుభూములు, ఆస్తులు ఉన్నవారు ఉన్నారని వారి పేర్లను తొలిగించి గ్రామ సభల ద్వారా ఇళ్లు లేని అర్హులైన వారికి మంజూరు చేయాలని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి రూప్‌సింగ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అదే విధంగా అకినేపల్లి మల్లారంలో ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్ఓఎఫ్ఆర్ భూమి, నాలుగు చక్రాల వాహనాలు ఉన్నవారిని లబ్ధిరులుగా ఎలా ఎంపిక చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభల ద్వారా ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి మంజూరు చేస్తామని చెప్పి ఇంటింటి సర్వే నిర్వహించిన అధికారులు ఇళ్లు ఉన్న వారికి ఎలా మంజూరు చేశారని నిరుపేదలు ప్రశ్నించారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జాబితాపై గ్రామల్లో గ్రామసభలు నిర్వహించి అనర్హుల పేర్లను తొలిగించి అర్హత కలిగిన నిరుపేదలను గుర్తించి మంజూరు చేయాలని కోరుతున్నారు.

### బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు



బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకల్లో సూర్య

**మంగపేట:** మండలంలోని బాలన్నగూడెం పంచాయతీ పరిధిలోని నరేందర్‌రావు పేటలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరి కుంజ సూర్య సోమవారం పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



ములుగు: జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ శబరీశ్



ములుగు: జెండా ఆవిష్కరిస్తున్న గ్రంథాలయ చైర్మన్ రవిచందర్



ములుగు: జెండా ఆవిష్కరిస్తున్న బడే నాగజ్యోతి



ఏటూరునాగారం: జెండా ఎగురవేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ అశోక్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో, పలు పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

\- సాక్షి నెట్‌వర్క్



ములుగు: మున్సిపాలిటీలో జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ సంపత్



ములుగు: జెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ వెంకటేష్



ములుగు: కలెక్టరేట్‌లో జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ దివాకర



మంగపేట: జెండా ఆవిష్కరిస్తున్న మండల స్పెసలాఫీసర్ సిద్దార్థరెడ్డి



మల్లంపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేక అధికారి తుల రవి



గోవిందరావుపేట: జెండాకు వందనం చేస్తున్న మండల ప్రత్యేక అధికారి జయరాజ్



ఎస్ఎస్ తాడ్వాయి: జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ సుమనవాణి



గోవిందరావుపేట: టీజీఎస్పీ 5వ బెటాలియన్‌లో..



మంగపేట: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



వెంకటాపురం(కె)లో..



ఎస్ఎస్ తాడ్వాయి: వందనం చేస్తున్న తహసీల్దార్



గోవిందరావుపేటలో..



వాజేడు: తహసీల్దార్ కార్యాలయంలో..



వెంకటాపురం(ఎం): తహసీల్దార్ కార్యాలయంలో..



వెంకటాపురం(కె): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



ఎస్ఎస్ తాడ్వాయి: కాంగ్రెస్ కార్యాలయంలో..



ములుగు రూరల్: బీజేపీ ఆధ్వర్యంలో..



వాజేడు: జెండా ఎగుర వేస్తున్న నాయకులు



వెంకటాపురం(కె): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



మంగపేట: ఎఫ్ఎస్‌సీఎస్ కార్యాలయం వద్ద..



ఏటూరునాగారంలో..



ఏటూరునాగారం: కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



వాజేడు: పోలీస్ స్టేషన్‌లో..

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం




ములుగు: యోగా ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క



వెంకటాపురం(ఎం): పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

● మంత్రి సీతక్క

**ములుగు:** ప్రతీ రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయూష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. యోగా భారతీయ సనాతన జీవన విధానం అని అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతి రోజు కనీసం 20 నిమిషాలు యోగా చేయాలని అన్నారు. ఈ నెల 21న నిర్వహించనున్న యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆయూష్ యోగా టీచర్స్ శ్రీగురు శివకృష్ణ, హరిత, డీవైఎస్ఓ తుల రవి, గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, కొత్తపల్లి బాబురావు, జ్యోతి, రాజేందర్, జయ తదితరులు పాల్గొన్నారు.

**పీఏసీఎస్ భవనం ప్రారంభం**

**వెంకటాపురం(ఎం):** మండలంలోని నర్సాపూర్‌లో రూ.25లక్షలతో నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని, రూ.10లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను మంత్రి ధనసరి సీతక్క ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పీఏసీఎస్ కార్యాలయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోతు రవిచందర్, పీఏసీఎస్ చైర్మన్ మాడుగుల రమేశ్, డీసీఓ సర్దార్‌సింగ్, తహసీల్దార్ గిరిబాబు, ఎంపీడీఓ రాజు ఉన్నారు.

**పోస్టర్ ఆవిష్కరణ**

**ఎస్ఎస్‌తాడ్వాయి:** మండల కేంద్రంలో ఈనెల 11న అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్క విగ్రహ ఆవిష్కరణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రవీందర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మేడారం జాతర మాజీ చైర్మన్ లచ్చుపటేల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చర్పా రవీందర్, పార్టీ మేడారం యూత్ అధ్యక్షుడు రమేష్ ఉన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో అగ్రగామి



ఏటూరునాగారం: ఇళ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న సాంబశివరెడ్డి



ఏటూరునాగారంలో..

● సాంబశివరెడ్డి

**మంగపేట:** సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మండలంలోని అకినేపల్లిమల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. సంక్షేమ సారధి దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిషలు శ్రమించే శ్రామికురాలు రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవతో వెనుకబడిన జిల్లా సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొయినొద్దీన్, నాగిరెడ్డి, బాలకృష్ణ, శేషయ్య, వెంకన్న, పూలమ్మ పాల్గొన్నారు.

**ఏటూరునాగారం:** ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన 141 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రతాలను సోమవారం అందజేసినట్లు పంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సర్వేలు చేసి ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రఘు, లాలయ్య, ఎల్లయ్య, శ్రీను, లక్కి, రమేష్, నర్సింగరావు పాల్గొన్నారు.

**శివాపురంలో..**

మండలంలోని శివాపురంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను 20 మందికి అందజేసినట్లు పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ వంగపండ్ల రవి, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు వంగపండ్ల సరిత, ఈసం యాదయ్య, ఎస్. శ్రీరాములు, రేగ సరిత, పెంచికల రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమలో కార్యక్రమంలో గద్ద రాజు, పన్నాల సాయిరెడ్డి, దుబ్బాక రాకేష్‌రెడ్డి, పూనెం రాజు, రేగ నర్సక్క, దనసరి నర్సింహరావు, సుంకరి సుధాకర్ పాల్గొన్నారు.

# ఐటీడీఏ ద్వారా అభివృద్ధి పనులు

● పీఓ చిత్రామిశ్రా



జెండాకు వందనం చేస్తున్న పీఓ చిత్రామిశ్రా

**ఏటూరునాగారం:** ఐటీడీఏ నెలకొల్పి 50 ఏళ్లు అవుతుందని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆమె ఎగురవేసి మాట్లాడారు. విద్యాసంస్థలల్లో మరమ్మతులను హెడ్మాస్టర్లకు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు రివాల్వింగ్ ఫండ్ ద్వారా అనుమతులు ఇచ్చి ఆశ్రమ పాఠశాలలో గురుకులాలలో పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా నేషనల్ హెల్త్ మిషన్ నిధుల ద్వారా సబ్ సెంటర్ లను మరమ్మతులు చేపించినట్లు తెలిపారు. ఐటీడీఏ ద్వారా 503 గ్రావెల్ రోడ్లు నిర్మించడానికి రూ.11.40 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యంగా, ప్రమాదం బారిన పడిన వారికి కోసం రూ.18 లక్షల వరకు బాధితులకు అందజేశామన్నారు. ఇలా అనేక సంక్షేమ ఫలాలను గిరిజనులకు అందజేయడంతోపాటు ఐటీడీఏ ఉద్యోగులకు సైతం వేతనాలు సకాలంలో ఇచ్చే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాజ్‌కుమార్, ఏఏఓ సంతోష్, ఎస్‌ఓ సురేష్‌బాబు, డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్, మేనేజర్ శ్రీనివాస్, అకౌంట్స్ మేనేజర్ నర్సింగ్, ఏటీడీఓ క్షేత్రయ్య, డీటీలు అనిల్, కిషోర్, పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్, వాగ్య, సుగుణ, మహేందర్, సురేష్ పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు



దాడుల్లో పాల్గొన్న పోలీసులు

**వెంకటాపురం(కె):** మండల పరిధిలోని నూగూరు గ్రామ శివారుల్లోని గుడుంబా స్థావరాలపై పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. నూగూరు గ్రామ శివారుల్లో గుండుబా తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో రెండువేల లీటర్ల బెల్లం పాకనం ధ్వంసం చేయడంతో పాటు 55 లీటర్ల నాటు సారను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రొబీషనరి ఎస్సైలు తిరుపతి రెడ్డి, అవినాష్, సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.